క్లుప్తంగా

ఎస్‌ఐ హరీష్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ



ఎస్‌ఐ హరీష్‌రెడ్డి

హుజూర్‌నగర్ : చింతల పాలెం ఎస్‌ఐగా డి.హరీష్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఎస్‌ఐ ఎం. కృష్ణారెడ్డిని నల్లగొండ వీఆర్‌కు బదిలీ చేస్తూ నల్ల గొండ వీఆర్‌లో ఉన్న డి.హరీష్‌రెడ్డిని చింతలపాలెం ఎస్‌ఐగా నియమిస్తూ ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సుధాకర్‌గౌడ్



ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా నియామకపత్రం అందుకుంటున్న సుధాకర్ గౌడ్

మునగాల : బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మునగాల మండలంలోని ఆకుపాముల గ్రామానికి చెందిన పోలంపల్లి సుధాకర్ గౌడ్ నియామకమయ్యారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని బీసీ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. సుధాకర్‌గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లేపల్లి అంజి, జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గాలి శ్రీనివాస్‌నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఓజో ఫౌండేషన్ చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకన్న

హుజూర్‌నగర్ : పట్టణంలో ఇటీవల మృతి చెందిన రాతికింది మట్టయ్యగౌడ్ కుటుంబసభ్యులను ఓజో ఫౌండేషన్ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఓజో ఫౌండేషన్ చైర్మన్ రఘున్న చేయూత ద్వారా రూ.5వేల ఆర్థికసాయాన్ని మట్టయ్య కుమారులు వీరస్వామి, వెంకటరమణ, నరసింహారావులకు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఆవులపాటి శ్రీను, నెమ్మోజు లక్ష్మణాచారి, సాయి విరాట్, రాము, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

18న జిల్లాకు రథయాత్ర

హుజూర్‌నగర్ : తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షనర్స్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్ఈయూ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పాత పెన్షన్ సాధన రథ యాత్ర ఈనెల 18న సూర్యాపేట జిల్లాకు వస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్.ప్రవీణ్ తెలిపారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని ఎస్టీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు బి.సైదులు, జి.ప్రసాద్, యూసుఫ్, అంజయ్య, వెంకటేశ్వర్లు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి



యాతవాకిళ్లలో ఇంకుడు గుంత నిర్మాణానికి మార్కింగ్ చేయిస్తున్న ఏపీడీ హన్నారీ

మఠంపల్లి : వర్షాకాలం వచ్చినందున గ్రామాలలో నీరు నిలిచే ప్రదేశాలను గుర్తించి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ఏపీడీ కే ఎమ్.హన్నారీ అన్నారు. శుక్రవారం మండలంలోని యాతవాకిళ్లలో అధికంగా నీరు నిలిచే 5 ప్రదేశాల వద్ద ఇంకుడు గుంతల ఏర్పాటుకు మార్కింగ్ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోలాహలం లక్ష్మీనరసింహరాజు, కార్యదర్శి నాగిరెడ్డి, ఉపాధి హామీ పథకం టీఏ బుంగయ్య, ఎఫ్ఏ భిక్షంనాయక్, స్థానికులు ఉన్నారు.

కార్మికులు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ : లేబర్ కార్డు కలిగిన భవన నిర్మాణ కార్మికులు ఉచిత వైద్య పరీక్షల శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని వేపలసింగారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సీఎస్‌సీ హెల్త్ క్యాంప్‌ను ఎంపీటీసీ లావణ్యతో కలిసి ఆమె ప్రారంభించి మాట్లాడారు. సీఎస్‌సీ హెల్త్ క్యాంప్ జిల్లా కోఆర్డినేటర్ రమావత్ శ్రవణ్‌కుమార్, డివిజన్ మేనేజర్ వెంకటేశ్వర్లు, నజీర్‌ఖాన్, కార్యదర్శి నాగమణి, కార్మిక సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త మేకల వీరబాబు తన పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ముకుందాపురంలోని ఇందిరా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో వీరబాబు వీరకుమారి, మేకల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తుల బలోపేతానికి కృషి

● ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ : కులవృత్తుల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయంతో పాటు పాడి, మత్స్య సంపదను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పేదలు ప్రభుత్వం అందించే సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కోదాడ, నడిగూడెం ఎంపీపీలు చింత కవిత, యాతాకుల జ్యోతి, నాయకులు ఆవుల రామారావు, శ్రీనివాసరావు, నాగేంద్రబాబు, అఖిల, రవికుమార్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే సామాజిక అభివృద్ధి

కోదాడఅర్బన్ : విద్యతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం కోదాడలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు బీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, బ్యాగులను ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడారు. దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలు సాధించాలని కోరారు.



కోదాడలో లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, సామాజిక రంగాలకు తొలి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. అనంతరం బీవీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బుర్రా పుల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు తమ ఫౌండేషన్ ముమ్ముందు అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కార్యక్రమంలో కోదాడ డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్రా సుధారాణి, బుర్రా వెంకటరెడ్డి, ఫౌండేషన్ కోశాధికారి బుర్రా ప్రమోద్‌రెడ్డి, బుర్రా నర్సిరెడ్డి, సత్యబాబు, రహీం, రాఘవరెడ్డి, రామారావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి

మోతె : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం మండలంలోని మామిళ్లగూడెంలో గల ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ మోతె మండల సోషల్ మీడియా అధ్యక్షుడిగా బొర్ర సతీష్‌ను ఎంపిక చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం సైదులు, ఆరె లింగారెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసుదన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కారింగుల శ్రీనివాస్, జిల్ల పల్లి ముత్తయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

పథకాల అమలులో దేశానికి ఆదర్శం

● ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గరిడేపల్లి మండలం కీతవారిగూడెంకు చెందిన చెన్నగాని సుజాత, కడప వెంకటయ్య, కీత రామనరసమ్మలకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం సీఎం కేసీఆర్ అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పి.శ్రీనివాస్ గౌడ్, కె.వెంకట్ రెడ్డి, జ్యోతి రామారావు, పి.అంజి, బి.భిక్షం తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

తెలంగాణలో రాజన్న రాజ్యం రావాలి

హుజూర్‌నగర్ : తెలంగాణలో రాజన్న రాజ్యం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ జల్లేపల్లి వెంకటేశ్వర్లు (జేవీఆర్) అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో పార్టీ మండల అధ్యక్షుడు మర్రి రవీందర్‌రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత సీఎం వైఎస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. అటువంటి పాలన మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. వైఎస్ జయంతి ఘనంగా నిర్వహించాలని కోరారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాస్, నాయకులు కొణతం రామిరెడ్డి, షాహిద్, నాగిరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు జేవీఆర్

సీపీఐ నాయకుల అరెస్టును నిరసిస్తూ రాస్తారోకో



చిలుకూరులో రాస్తారోకో చేస్తున్న సీపీఐ నాయకులు

చిలుకూరు : తెలంగాణ రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చకుండా ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 8వ తేదీన వరంగల్ రావడాన్ని వ్యతిరేకించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాస్‌రావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతిలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కోదాడ-జడ్చర్ల నేషనల్ హైవేపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ మోదీకి తెలంగాణలో అడుగు పెట్టే నైతిక హక్కు లేదన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు, నాయకులు సాహెబ్ అలీ, దొడ్డా వెంకటయ్య, రెమిడాల రాజు, కొండలు, ఆంజనేయులు, వెంకటి, నాగేశ్వరరావు, వాసు, లక్ష్మయ్య, అంకులు, శ్రీను, అంజయ్య, మండవ వెంకటేశ్వర్లు, అలివేలు, మహముదా బేగం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

కోదాడఅర్బన్ : ఏబీసీడీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింత బాబు మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు బచ్చలకూర నాగరాజు ఆధ్వర్యంలో కోదాడలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

చిలుకూరు : మండల కేంద్రంలోని హరిజనవాడలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు వడ్డేపల్లి కోటేష్, మండల ఇన్‌చార్జ్‌మల్లెపంగు సూరిబాబు, నాయకులు సిద్దెల శ్రీను, ముదిగొండ బాలు, వీరబాబు, సైదులు, ఎల్లయ్య, ఆనంద్, మహేష్, రాములు, శ్రీను, రాజు, బ్రహ్మం, సిద్దూ, వినయ్, అంజి, చందు, పవన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



కోదాడఅర్బన్ : ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరిస్తున్న జాతీయ ప్రధాన కార్యదర్శి చింత బాబు



నడిగూడెంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నడిగూడెం : మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఎదుట జెండా ఎగుర వేసి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ మండల అధ్యక్షుడు మిట్టగణుపుల మోషె, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దున్నా అభిమన్యు, నాయకులు పందిటి నవీన్‌కుమార్, శ్రీకాంత్, శ్యామ్, నాగార్జున్, వంశీ, మహేష్ పాల్గొన్నారు.

జెండా దిమ్మె ప్రారంభం

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని లక్కవరంలో నిర్మించిన ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెను ఎంపీటీసీ కాశమ్మ శుక్రవారం ప్రారంభిచారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రణపంగు కాశమ్మ, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు అంజనపల్లి సుదర్శన్, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు రణపంగు అజయ్, ఉపాధ్యక్షుడు భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

గరిడేపల్లి : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఎంపీడీఓ కన్నంతరెడ్డి వనజ అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గరిడేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మొక్కలు నాటి అనంతరం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 32 గ్రామ పంచాయతీల పరిధిలో గల నర్సరీల్లో పెంచిన మూడు లక్షల మొక్కలను హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ ఆరు మొక్కల చొప్పున పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సీతారాంరెడ్డి, ఏపీఓ సురేష్, పంచాయతీ కార్యదర్శి రేణుక, సైదాబీరాజ మహ్మద్, ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరితగౌడ్, మేకపోతుల శ్రీను, రామ్‌రెడ్డి, ఆనమ్మ, బొంత వెంకట్‌రెడ్డి, జానమ్మ వెంకట్‌రెడ్డి, నాగరాజు, పద్మ, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



గరిడేపల్లిలో పండ్ల మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ వనజ

జీఓ 46తో తీవ్ర అన్యాయం

పాలకవీడు : జీఓ 46తో పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్ శుక్రవారం అన్నారు. ప్రభుత్వం నార్త్, సౌత్ జోన్లుగా విభజించి అందులో హైదరాబాద్‌కు 53 శాతం, మిగతా జిల్లాలకు 47 శాతం రిజర్వేషన్లు కేటాయించడంతో వేలాది మంది యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోవాల్సి వస్తుందన్నారు. కావున జీఓ 46ను రద్దు చేసి పాత పద్ధతిలో నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

మున్సిపల్ వైస్‌చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో అవిశ్వాసానికి రంగం సిద్ధమైంది. మున్సిపాలిటీలో మొత్తం 28 మంది కౌన్సిలర్లు ఉండగా వారిలో 19 మంది వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావుపై అవిశ్వాస తీర్మానానికి మొగ్గు చూపుతూ సంతకాలు చేశారు. తీర్మాన కాపీని కౌన్సిలర్లు కొమ్ము శ్రీను, జక్కుల శంబయ్య, అమరబోయిన సతీష్, అమరబోయిన గంగరాజు శుక్రవారం అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్‌కు అందజేశారు.



అదనపు కలెక్టర్‌కు తీర్మాన కాపీ అందజేస్తున్న కౌన్సిలర్లు

పునీత సిల్వియో పాస్కాలికి నివాళి

మఠంపల్లి : మండల కేంద్రంలోని సెయింట్ ఆన్స్ పాఠశాల పునీత, అన్నమ్మ సభ సంస్థాపకుడు ఫాదర్ సిల్వియో పాస్కాలి 99వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో గల పాస్కాలి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుపీరియర్ సిస్టర్ రూబీ, ప్రిన్సిపాల్ సిస్టర్ సుజాతలు మాట్లాడారు. ఇటలీ దేశానికి చెందిన పాస్కాలి 1914వ సంవత్సరంలో మఠంపల్లికి వచ్చి పేద విద్యార్థులకు చదువు అందించాలనే ఉద్దేశంతో నలుగురు మత కన్యలతో అన్నమ్మ సభను ప్రారంభించారన్నారు. ఆనాటి నుంచి స్థానికంగా అనాథలకు, పేదలకు విద్య, వైద్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వాలీబాల్ క్యాంపు క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ కొండేటి సుధాకర్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ బీవీ రామారావు, సిస్టర్ మార్గరేటా, పీఈటీలు తరుణ్‌రెడ్డి, ముక్కంటి, ఉపాధ్యాయులు నాగరాజు, శ్రీను, స్వర్ణ, నాగమణి, మహేశ్వరి, మౌలాబీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పాస్కాలి విగ్రహానికి నివాళులర్పిస్తున్న సుపీరియర్ సిస్టర్, ప్రిన్సిపాల్, తదితరులు

పంచాయతీ కార్మికుల సమ్మెకు పలువురి మద్దతు

మునగాల : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం రెండవ రోజుకు చేరింది. సమ్మెకు రాష్ట్ర జేఏసీ నాయకుడు సొంపంగు రాధాకృష్ణ, టీజేకేయూ రాష్ట్ర నాయకుడు కేతారపు సైదులు, ఐఎఫ్‌టీయూ నాయకుడు ధరావత్ రవి సంఘీభావం ప్రకటించి దీక్షను ఉద్దేశించి మాట్లాడారు. జీఓ నెం.60 ప్రకారం రూ.19,600 వేతనం పెంచి, పీఎఫ్, ఈఎస్‌ఐను వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గుర్వమ్మ, నాయకులు రాజ్‌కుమార్, వెంకటేశ్వర్లు, రాజేష్, ముత్తయ్య, వెంకన్న, రాము పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

కోదాడరూరల్ : గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం రెండోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ అర్హులైన సిబ్బందిని క్రమబద్ధీకరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనాన్ని పెంచాలని కోరారు.

జీపీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

చిలుకూరు : గ్రామ పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె శుక్రవారం రెండవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జీపీ కార్మికులు మాట్లాడుతూ పీఆర్‌సీలో నిర్ణయించిన మినిమమ్ బేసిక్ వేతనం రూ.19 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కట్టెకోల శ్రీనివాస్‌రావు, జీపీ కార్మికులు తిరగమళ్ల వెంకటేశ్వర్లు, బండి ఉపేందర్, వడ్రాణపు తిరపయ్య, నాగేశ్వరరావు, నాగేంద్రబాబు, శ్రీను, కిరణ్, కృష్ణయ్య, కాశయ్య, రమేష్, మట్టయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

గరిడేపల్లి : గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆయన సీపీఐ తరపున సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి త్రిపురం సుధాకర్‌రెడ్డి, ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి బాదె నర్సయ్య, నాయకులు వెంకన్న, నబీసాహెబ్, వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్మికులు సత్యనారాయణ, నర్సిరెడ్డి, శ్రీను, వెంకన్న, ముత్తయ్య, గోపయ్య తదితరులు ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నేరేడుచర్ల : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి కోరారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలన్నారు. పలువురు కార్మికులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల వంటావార్పు

మఠంపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌తో నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది శుక్రవారం మండల పరిషత్ వద్ద వంటావార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేసేదాకా ఉద్యమం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్‌రసూల్‌మియా, పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇంటి రవి, ఎం.మైసయ్య, దేవదానం, వెంకటేశ్వర్లు, శ్రీను, కిట్టయ్య, అంజయ్య, నాగయ్య, దావీద్, గురువారెడ్డి ఉన్నారు.

పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు

నడిగూడెం : గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుతుకూరి వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ మండల అధ్యక్షుడు మిట్టగణుపుల మోషె, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు : తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శుక్రవారం రెండవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికుల సమ్మెకు ఎంపీపీ కొట్టె పద్మసైదేశ్వరరావు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం సిబ్బందిని పర్మినెంట్ చేయడంతో పాటు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సైదులు, వెంకటేశ్వర్లు, భగవాన్, కోటయ్య, మరియమ్మ, శ్రీనివాసరావు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



మునగాలలో జీపీ కార్మికుల దీక్షను ఉద్దేశించి మాట్లాడుతున్న రాధాకృష్ణ



మఠంపల్లిలో వంటావార్పు చేస్తున్న పంచాయతీ కార్మికులు

మట్టపల్లిలో శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం

మఠంపల్లి: మట్టపల్లి దేవాలయంలో శుక్రవారం శ్రీలక్ష్మీనృసింహస్వామి నిత్య కల్యాణాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో సుప్రభాతసేవ, నిత్యాగ్నిహోత్రి, మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు అష్టోత్తర, సహస్ర, కుంకుమార్చనలు జరిపించారు. ప్రధాన ఆలయంలోని ముఖమండపంలో ఎదుర్కోళ్ల మహోత్సవం, విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, పంచగవ్యప్రాశన, రుత్విగ్వరణం, మధుపర్కపూజ, మాంగల్యధారణ నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక చైర్మన్ చెన్నూరు విజయ్‌కుమార్, ఈఓ నవీన్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

కృష్ణానదికి హారతిపూజ

మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని కృష్ణానది ప్రహ్లాదఘాట్‌లో శుక్రవారం అర్చకులు హారతిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా గర్భాలయం నుంచి శ్రీరాజ్యలక్ష్మి అమ్మవారిని పల్లకీసేవతో ప్రహ్లాదఘాట్ వద్దకు ఊరేగింపుగా తరలించి నదికి హారతిపూజలు జరిపించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు, ఈఓ, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



మట్టపల్లిలోని కృష్ణానది ప్రహ్లాదఘాట్‌లో హారతిపూజ నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

రైతులకు సరైన సూచనలు అందించాలి

గరిడేపల్లి: డీలర్లు దేశీ కోర్సులో నేర్చుకున్న విషయాలను రైతులకు తెలియజేసి, దిగుబడులు పెంపొందించేందుకు కృషి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్ అన్నారు. శుక్రవారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో గల కేవీకేలో దేశీ కోర్సు పూర్తి చేసుకున్న డీలర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశీ కోర్సు పూర్తి చేసుకున్న డీలర్లు తమ వద్దకు వచ్చే రైతులకు ఆయా పంటల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, సరైన మందులను సిఫార్సు చేయాలన్నారు. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ వ్యవసాయ అధికారిణి సుధారాణిని సత్కరించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త, కో ఆర్డినేటర్ లవకుమార్, నరేష్, కిరణ్, నరేష్, ఆదర్శ్, మాధురి, సుగంధిలతో పాటు 38 మంది దేశీ డీలర్లు పాల్గొన్నారు.

సైదమ్మ మృతి బాధాకరం

మునగాల : మండలంలోని నర్సింహులగూడెం గ్రామ సీపీఎం పార్టీ కార్యదర్శి సొంపంగు గుర్వయ్య సతీమణి సైదమ్మ మృతి బాధాకరమని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. అనారోగ్యంతో మృతిచెందిన సైదమ్మ మృతదేహానికి ఆయన శుక్రవారం ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, మండలాల కార్యదర్శులు చందా చంద్రయ్య, రాపోలు సూర్యనారాయణ, నాయకులు మారం వెంకటరెడ్డి, శ్రీరాములు, భగత్‌సింగ్, మంగతాయమ్మ, వెంకన్న, శరబంద, రమేష్ పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

మేళ్లచెరువు : మండల కేంద్రంలో శ్రీ రామదూత ట్రస్టు ఆధ్వర్యంలో నిరుపేదలకు శుక్రవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

‘మధ్యాహ్న’ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

గరిడేపల్లి : మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి యాకుబ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నాయకుడు వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10, 11, 12వ తేదీలలో ఎప్పుడైనా టోకెన్ సమ్మె చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకురాళ్లు నాగేంద్ర, సైదమ్మ, నాగేంద్ర, తదితరులు ఉన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నేరేడుచర్ల : మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రభుత్వం పెంచిన వేతనాల బకాయిలను తక్షణమే చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఏజెన్సీ మహిళలతో మాట్లాడారు.

గోపాలకృష్ణ మృతి తీరని లోటు

హుజూర్‌నగర్‌రూరల్ : కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు తురక గోపాలకృష్ణ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని హుజూర్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బూరుగడ్డలో గోపాలకృష్ణ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు యరగాని భిక్షంగౌడ్, బత్తిని శివాజీ, నర్సింహారావు, నాగేంద్ర, గురవయ్య, నాగయ్య, వీరబాబు తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ



చౌటపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులు తనిఖీ చేస్తున్న తహసీల్దార్ సాయాగౌడ్

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లిలో గల గ్రామ పంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్ దుకాణాలను మఠంపల్లి తహసీల్దార్ సాయాగౌడ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి కవిత, అంగన్‌వాడీ టీచర్ వీరజ్యోతి, స్థానికులు, ఉన్నారు.